తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-13- డిసెంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 195 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

**మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం**

**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థిక వేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢల్లీపర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.

మిగతా 2లో






## నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్




**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడిరచారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

- ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం
- జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ



**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో

మిగతా 2లో

## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది
- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

మిగతా 2లో

## జన, కులగణనకు 11718 కోట్లు కేటాయింపు

- పూర్తి డిజిటల్ పద్దతిలో 2027 ఫిబ్రవరి కల్లా ముగింపు
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాల్రకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల్ర మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..
- వెల్లడిరచిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని

మిగతా 2లో

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్



**హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని..

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

(మొదటి పేజీ తరువాయి)

మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం



వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్



బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఎఐ టూల్స్?జ్జీ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్చేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ



ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండిరచిన పంటను అమ్ముకోలేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తుపెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నా



రని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.

వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామినో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.



# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం



ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి` మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1. 3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# కార్మికుల 5వ రోజు నిరసన సంఘీభావంతో ధర్నాకు చేరుకున్న సీపీఐ నాయకత్వం






## సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**నాచారం, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చ-ట్లు):** నాచారం పారిశ్రామిక వాడలోని షాహీ ఎక్స్‌పోర్ట్స్ గార్మెంట్స్ లిమిటెడ్‌లో మహిళా కార్మికులు చేపట్టిన నిరసన ధర్నా 5వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కె. నారాయణ నిరసన స్థలానికి వచ్చి కార్మికులకు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతుందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మహిళా కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను తీర్చాలని నారాయణ డిమాండ్ చేశారు. "తక్షణమే పరిష్కారం చూపకపోతే యాజమాన్యాన్ని తాట తీస్తాం" అని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ఎస్. బోస్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా నేతలు దామోదర్ రెడ్డి, ధర్మేంద్ర, రచ్చ కిషన్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్యప్రసాద్‌తో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.సీపీఐ నేత నారాయణ రాకతో లేబర్ శాఖ కూడా స్పందించింది. ధర్నా స్థలానికి వచ్చిన శ్యాంసుందర్ జాజుల, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, కార్మికులతో మాట్లాడి షాహీ ఎక్స్‌పోర్ట్స్ జీఎం మురళి వారం రోజుల గడువు కోరుతూ లిఖితపూర్వక వివరణ ఇచ్చారని తెలిపారు.వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించనట్టయితే లేబర్ ఆఫీస్‌కు అధికారిక ఫిర్యాదు ఇచ్చి, తదుపరి ఆందోళనను కొనసాగించవచ్చని ఆయన మహిళా కార్మికులకు సూచించారు.

# ప్రచార పర్వానికి తెర!





**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారానికి శుక్రవారం తెరపడింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పాలేరు నియోజకవర్గ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా రోడ్‌షోలలో ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

- చివరిరోజు కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు
- పాలేరులో హోరెత్తిన రోడ్‌షోలు.. "జై కాంగ్రెస్" నినాదాలతో దద్దరిల్లిన గ్రామాలు!

**తుది అంకంలో కాంగ్రెస్ శ్రేణుల సుడిగాలి పర్యటన**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలంలో ప్రచారాన్ని హోరెత్తించారు. ఆయన రాజుపేట, రాజుపేట బజార్, ఈశ్వరమాదారం, మంగళి తండా, మల్లేపల్లి గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను, స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రోడ్‌షోలు నిర్వహించారు. మరోవైపు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి, నేలకొండపల్లి మండలంలోని భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.

**జనం నుంచి విశేష స్పందన**

నేతలు ఎక్కడకు వెళ్లినా ఆయా గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా రోడ్‌షోలకు హాజరయ్యారు. రోడ్ల పక్కన నిలబడి ఘన స్వాగతం పలికారు. సభల్లో ప్రజలు పెద్ద ఎత్తున "జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్" అంటూ నినాదాలు చేయడంతో ఆయా గ్రామాలు దద్దరిల్లాయి. ఈ నెల 14వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ






**ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 12( తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్‌హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కోకన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా,

- తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక
- మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం.
- జర్నలిస్టుల హక్కులు– సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు

వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని వారు స్పష్టం చేశారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నాయకులు వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, అమరబోయిన ఉపేందర్, కందరబోయిన కృష్ణ, కాసోజు శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ, అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ (చిట్టి) చారిత్రాత్మక విజయం



## బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ (చిట్టి) 564 భారీ మెజారిటీతో గెలుపు

**పెద్దమందడి,డిసెంబర్12(తెలంగాణ ముచ్చ-ట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ (చిట్టి) చారిత్రాత్మక విజయం సాధించారు. గ్రామ చరిత్రలో ఎన్నడూ రాని 564 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థులపై ఘన గెలుపు నమోదు చేస్తూ సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. ఎన్నికల ప్రారంభం నుంచే గ్రామ ప్రజల మద్దతు అశోక్‌కు గట్టిగా లభించింది. గ్రామ అభివృద్ధి పట్ల చూపిన నిబద్ధత, ప్రజలతో నిశితంగా చేసిన మమేకం, ప్రతి ఇంటికి వెళ్లి చేసిన ప్రచారం ఈ విశేష విజయానికి కారణమైంది. ఎన్నిక ఫలితాలు వెలువడగానే వెల్టూర్ గ్రామం పండుగ వాతావరణం సంతరించుకుంది. అనుచరులు, గ్రామస్తులు డప్పులు మోగిస్తూ, పటాకులు పేలుస్తూ అశోక్‌ను ఘనంగా సన్మానించారు.గ్రామ చరిత్రలో ఇంత భారీ మెజారిటీతో వచ్చిన ఈ విజయం వెల్టూర్ అభివృద్ధికి నూతన దిశను చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలు అందిస్తానని సర్పంచ్ అశోక్ సంకల్పం వ్యక్తం చేశారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా




## జయగిరి సర్పంచ్ అభ్యర్థి తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు

**హసన్ పర్తి, డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):**స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చివరి రోజు ప్రచారంలో సందర్భంగా జయగిరి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డప్పుసప్పుల్లతో,కోలాటలతో సర్పంచ్ అభ్యర్థి తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు,కులాలకు అతీతంగా నాకు మద్దతుగా ఉన్న గ్రామ ప్రజలకు కష్ట సుఖలలో అండదండగా ఉంటానని గ్రామంలో ప్రధాన సమస్య కోతుల బెడదతో మహిళలు,చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని కోతుల సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.బతుకమ్మ స్థలం కబ్జా కావడంతో జయగిరి మహిళలు రోడ్డు మీద బతుకమ్మ ఆడుతున్నారని వచ్చే బతుకమ్మ వరకు స్వంత బతుకమ్మ స్థలంలో బతుకమ్మను ఆడించి జయగిరి మహిళల ఆత్మగౌరాన్ని నిలబెడతనని గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనులు చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు.

# నాచారం డివిజన్ పునర్విభజనపై బీఆర్ఎస్ నాయకుల ఆందోళన



**నాచారం, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** గ్రేటర్ హైదరాబాద్‌ను 300 డివిజన్లుగా పునర్విభజించిన నేపథ్యంలో నాచారం డివిజన్‌ను మెయిన్ రోడ్డును ఆధారంగా చేసుకొని రెండు కొత్త డివిజన్లుగా — హెచ్‌ఎంటి నగర్ మరియు నాచారం — విభజించారు. పాత నాచారం బౌండరీలతోనే హెచ్‌ఎంటి నగర్ డివిజన్ ఏర్పడినందున అక్కడ ఎలాంటి అభ్యంతరాలూ లేవని స్థానిక నేతలు తెలిపారు.అయితే, పాత నాచారం డివిజన్ పరిధిలో ఉన్న కొన్ని కాలనీలు తార్నాక డివిజన్‌లో పొందుపరిచినట్లు గుర్తించామని, ఆ కాలనీలన్నిటినీ తిరిగి నూతనంగా ఏర్పాటైన నాచారం డివిజన్‌కే చేర్చాలని జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేసిన అభ్యంతరాల డెస్క్‌కు వినతిపత్రం సమర్పించినట్టు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ తెలిపారు.ఈ మేరకు ముందుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి సమస్యను వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించి "నాచారం నుండి ఒక్క కాలనీ కూడా తార్నాకకు వెళ్లకుండా చూస్తాను" అని హామీ ఇచ్చినట్టు శేఖర్ తెలిపారు.

# టీజీ హజ్ కమిటీ చైర్మెన్ కుస్రో పాషా సేవలు ప్రశంసనీయం..



## వరంగల్ జిల్లా ఖాజీపేట లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ఆర్.పి.వి. సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి

**ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మెన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియబానీ కుస్రో పాషా సేవలు ప్రశంసనీయం అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా ఖాజీపేటలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన ముస్లిం సమాజానికి అందిస్తున్న సేవలు హర్షణీయమని ఆయన అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మక్కా యాత్ర హజ్, ఉమ్రా యాత్రలో మరిన్ని సధుపాయలు కల్పించి, సేవలను విస్తృత పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఫ్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు ముహమ్మద్ గౌస్ పాషా ,జర్నలిస్ట్ షేక్ మదర్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**చిల్కానగర్, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్‌లోని సీతారామ కాలనీలో 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ,“చిల్కానగర్ డివిజన్‌లో ఇప్పటి వరకు సుమారు 110 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం. సీతారామ కాలనీలో ఇప్పటికే 95 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం” అని పేర్కొన్నారు.పనుల నాణ్యతపై అధికారులు, కాంట్రాక్టర్లకు ఆమె సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీతారామ కాలనీ అధ్యక్షులు గూడూరు రమేష్ గౌడ్, నాయకులు రామాంజనేయులు, అంజిరెడ్డి, నర్సిరెడ్డి, బల్లెం వేణుమాధవ్, నాగేశ్వరరావు, మధు, హరిబాబు, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ -12(తెలంగాణ ముచ్చట్లు):** భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు.

అవగాహన కార్యక్రమం అనంతరం “ప్రశ్నలు - సమాధానాలు” సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్‌లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని, అర్బన్ ప్రాంతాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవుతుందని అన్నారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస అవగాహన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగాయని, దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు.

భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటారాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని, ప్రతి స్థాయి లో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహ్రా, రాహూల్, అయేషా ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం బ్యూరో, డిసెంబర్- 12(తెలంగాణ ముచ్చట్లు):** రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు.

ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు. రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్‌కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిహెచ్ఎంసి పునర్విభజనపై అభ్యంతరాలు కాప్రా ప్రజల డిమాండ్




**కాప్రా, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు) :** నూతనంగా ప్రతిపాదించిన చక్రిపురం-16 డివిజన్ పేరును ‘కుషాయిగూడ-16’గా మార్చాలని నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. చర్లపల్లి-3 డివిజన్‌ను రెండు భాగాలుగా విభజిస్తూ కొత్త డివిజన్‌కు చక్రిపురం-16 అని నిర్ణయించడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శతాబ్దం చరిత్ర కలిగిన కుషాయిగూడ పేరు ప్రాంతీయ గుర్తింపు, సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తుందని అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు యావపురం రవి, ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీఓ తుల్జా సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. డివిజన్‌కు కుషాయిగూడ-16 అనే పేరునే నిర్ణయించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్, సహాయ కోశాధికారి సాయి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## పామిరెడ్డిపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి మధిర మంజుల శ్రీశైలం ఘనవిజయం



**పెద్దమందడి,డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పదవిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధిర మంజుల శ్రీశైలం ఘనంగా కైవసం చేసుకున్నారు. 390 ఓట్ల భారీ మెజారిటీతో వచ్చిన ఈ విజయంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. విజయాన్ని పురస్కరించుకుని గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీలు నిర్వహించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎన్నికైన సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు చూపిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటానని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి అడుగూ ముందుకు వేస్తానని తెలిపారు. గ్రామ శుభ్రత, రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా, ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో పామిరెడ్డిపల్లిని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తానని మంజుల శ్రీశైలం హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఈ విజయాన్ని అభివృద్ధికి నాందిగా అభివర్ణిస్తూ అభినందనలు తెలియజేశారు.


# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు




- పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్ప కృష్ణ చైతన్య.
- సర్వత్రా అభినందనల వెల్లువ

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్యకు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్యకు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యా సంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

# ఉప్పల్ కాలభైరవ స్వామి దేవాలయంలో మూడో వార్షికోత్సవ వేడుకలు



**ఉప్పల్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ భగయత్‌లో గల కాలభైరవ స్వామి దేవాలయం నిర్వహించిన మూడో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అలాగే పార్టీ నాయకులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం మాట్లాడిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ,“కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలి” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరంజన్, బంటి గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, బరంపేట్ మురళి ముదిరాజ్, చింతల్ నర్సింహారెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపుడి నరసింహారావుకి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు..



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం గోపాలపురం బిఆర్ఎస్ నాయకులు గొల్లపుడి రాంప్రసాద్ తండ్రి గొల్లపుడి నరసింహారావు శుక్రవారం శుక్రవారం అనారోగ్యంతో పరమపదించారు. వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,నాయకులు గొల్లపూడి హరికృష్ణ, వంకుడోతు సురేష్, మోరంపూడి సాయి, అశోక్,మోహన్ తదితరులు...

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
శనివారం-13- నవంబర్ 2025





## నెహ్రు నగర్, అశోక్ నగర్, మర్రిగూడ కాలనీలను శక్తి సాయి నగర్ డివిజన్‌లో కలపాలని డిమాండ్

**మల్లాపూర్, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**

జిహెచ్ఎంసి నూతన డిలిమిటేషన్ లో మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న నెహ్రు నగర్, అశోక్ నగర్, మర్రిగూడ, హెచ్‌సీఎల్ కాలనీలను మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌కు జత చేసిన నేపథ్యంలో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ కాలనీలను శక్తి సాయి నగర్ డివిజన్‌లోనే కలపాలని కోరుతూ కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి స్థానికులతో కలిసి అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ,"భౌగోళికంగా, ప్రజా సమస్యల పరంగా, శక్తి సాయి నగర్‌కు ఈ కాలనీలు సహజ అనుసంధానం కలిగి ఉన్నాయి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డివిజన్ మార్పు చేయాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెహ్రూనగర్, అశోక్ నగర్, మర్రిగూడకు చెందిన పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.



## శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

◆ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు)**

శాంతియుతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ కారేపల్లి మండలం దుబ్బాతండా, మధారం గ్రామాలలో రాజకీయ నాయకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని ఏసీపీ అన్నారు.గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగాకొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 బి న్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు.



## సమస్యాత్మక గ్రామలలో ప్రజలకు అవగాహన

◆ ఏసీపీ కల్లూరు వసుంధర యాదవ్

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు)**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వి.ఎం.బంజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మలకుంట, రామచంద్రరావు బంజారా, యెరుగట్ల సమస్యాత్మక గ్రామాలలో స్థానికులకు ఎన్నికల నిబంధనలు, శాంతిభద్రతల నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునేలా పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## 60 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఓటు!

**మంచిర్యాల, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** మంచిర్యాల జిల్లాలో రెండు గ్రామాల మధ్య ఎత్తయిన గుట్ట ఉండడంతో కొత్తగడపూర్ గ్రామంలోని ఓటర్లు 60 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఓటు వేశారు. హాజీపూర్ మండలంలోని చిన్న గోపాల్పూర్ గ్రామపంచాయతీకి వచ్చిన వారంతా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతంలో కొత్తగడపూర్ ఓటర్లు ఎత్తైన గుట్ట ఎక్కి 15 కిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చి చిన్న గోపాల్పూర్ పంచాయతీలో ఓటేసేవారు.

# షాహీ ఎక్స్‌పోర్ట్స్ కార్మికుల ధర్నా ఐదో రోజుకూ కొనసాగింపు

◆ లేబర్ శాఖ జోక్యం ఫలించలేదు – చర్చలు నిలిచిపోయాయి
◆ యాజమాన్యం హామీని తిరస్కరించిన కార్మికులు




**హైదరాబాద్, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని షాహీ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ కార్మికుల ధర్నా ఐదో రోజుకీ కొనసాగింది. న్యాయమైన జీతాలు, పనిస్థల వేధింపుల నిలుపు, కనీస సౌకర్యాల కల్పన వంటి డిమాండ్లతో కార్మికులు చేపట్టిన ఆందోళనకు లేబర్ శాఖ అధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ చర్చలు ఫలించలేదు. యాజమాన్యం ఇచ్చిన రాతపూర్వక హామీని కార్మికులు తిరస్కరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

అంజయ్య భవన్ ముందు ధర్నా

సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో అంజయ్య భవన్ (లేబర్ కార్యాలయం) ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నా తీవ్రత పెరగడంతో జెసిఎల్ అధికారులు స్పందించి డీసీయల్ శ్యాంసుందర్ జాజు, ఏసీయల్ రవీందర్ రెడ్డిని చర్చల కోసం పంపారు. అయితే యాజమాన్యంతో జరిగిన మాట్లాడకలో స్పష్టత రాకపోవడంతో చర్చలు నిలిచిపోయినట్లు కార్మిక నాయకులు తెలిపారు.

నాయకుల మద్దతు

ధర్నా స్థలానికి సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ, బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, సీఐటీయూ రాష్ట్ర




ఉపాధ్యక్షురాలు ఎస్.రమ, రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీకాంత్, జిల్లా నాయకులు జె.చంద్రశేఖర్, ఏ.అశోక్, కోమటి రవి తదితరులు చేరుకున్నారు. కార్మికులకు ఐక్యత తెలుపుతూ వారు మాట్లాడుతూ—"కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో పోరాటం మరింత తీవ్రమవుతుంది" అని



హెచ్చరించారు.

యాజమాన్యం హామీపై అసంతృప్తి

లేబర్ అధికారులు కార్మికులకు యాజమాన్యం పంపిన రాతపూర్వక లేఖను వివరించారు. లేఖ ప్రకారం 7 రోజుల్లో సెంట్రల్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే ఇది స్పష్టతలేని హామీగా భావిస్తూ కార్మికులు తిరస్కరించారు.

కార్మికుల ఆవేదన

"మాకు న్యాయమైన జీతాలు కావాలి. మా శ్రమను దోచుకుంటున్నారు. సంస్థలో వేధింపులు పెరిగాయి. కనీస బాత్‌రూమ్ సౌకర్యాలు కూడా లేవు. స్పష్టమైన పరిష్కారం వచ్చినప్పుడే డ్యూటీలో చేరుతాం" అని కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.గణేష్, ఐ.రాజశేఖర్, జి.శ్రీనివాస్, జె.వెంకన్న, బి.వి.సత్యనారాయణ, బి.లింగస్వామి, ఆర్.సంతోష్, ఐ.రమేష్, మహిళా నాయకులు వినోద, సృజన, మంగా, టీయూసీఐ ప్రదీప్, సీపీఐ నాయకులు బోస్, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం..

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12,(తెలంగాణ ముచ్చట్లు):** మొదటి విడత జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయం నందు జరిగింది. మండల అధ్యక్షులు వీరు నాయక్ మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్, నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసిన వెనకాడకుండా వ్యతిరేకంగా ఎన్నికల్లో పోరాడి ఎన్నికైన 11 మంది సర్పంచ్ మరియు ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు కోటపాడు కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మంచుకొండ తేజవత్ శంకర్,వేపకుంట్ల పొట్లపల్లి రమాదేవి, శివాయిగూడెం బానోతు సునీత,జీకే బంజర మాలోతు జ్యోతి,రాంఖ్యతండా గుగులోతు మూర్తి,బద్యతండా నునావత్ పెంట్యా,లచ్చిరాం తండా మాలోతు సుశీల, ఎన్ వి బంజర జర్పుల సౌంద ర్య,మూలగూడెం జర్పుల రవీందర్,కేవీ బంజర భూక్యా సరిత లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,నాయకులు మందడపు నరసింహారావు,పొట్లపల్లి రాజా, తాత వెంకటేశ్వర్లు,లక్షణ్ నాయక్,ముతయ్య,వెంకట్ ,రామకృష్ణ,దేవా, తారచంద్,శ్రీను,రాంబాబు, సునీల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్‌పై అప్రమత్తంగా పని చేయాలి





◆ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**

2002 నుంచీ ఉన్న ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా ప్రమాణా లకు అనుగుణంగా సవరించడం అత్యంత కీలకమని, ఈ మ్యాపింగ్ ను పూర్తిగా జాగ్రత్తగా, ఖచ్చితంగా నిర్వహించాలని ఎఆర్ఓలు, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన ప్రధాన ఎన్నికల అధికారిని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఈఓ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటివరకు కేవలం 15 శాతం మాత్రమే పూర్తయిందని, ఇది చాలా వెనుకబడిన స్థితి అని వివరించారు. మరో రెండు వారాల్లో కనీసం 30 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎఈఆర్ఓలు తమ పరిధిలో పూర్తి బాధ్యత తీసుకుని, బిఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించి మ్యాపింగ్ వేగం పెంచాలని సూచించారు. బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేసి, ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి, మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో ఉన్న హౌస్ నంబర్, పేరు, ఎపిక్ నంబర్ సెర్చ్ ఆప్షన్లు డేటా మ్యాపింగ్‌ను సులభతరం చేస్తున్నాయని తెలిపారు.అవసరమైన చోట్ల అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం స్థాయిలో మ్యాపింగ్ పురోగతిని ఈఆర్ఓలతో నేరుగా సమీక్షించి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.ఎన్నికల సంబంధిత ఏవైనా సహాయం, సూచనల కోసం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎప్పుడూ అందుబాటు లో ఉంటుందని ఆయన తెలిపారు.

## సౌర విద్యుత్తు ఉత్పత్తిలో సింగరేణి దూకుడు

**బెల్లంపల్లి, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** బొగ్గు ఉత్పత్తిలో 137 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గడించిన సింగరేణి సంస్థ, ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు ఆదర్శంగా నిలిచేలా ఇతర ఇంధన వనరుల వెలికితీత కోసం ప్రయత్నించడంలో సఫలం అవుతోంది. ఒకవైపు కొత్తగనులు రాక.. ఉత్పత్తి చేసిన బొగ్గు, విద్యుత్తుపై రావాల్సిన బకాయిలు రూ.40 వేల కోట్లకుపైగా పేరుకుపోయి ఇబ్బందులు పడుతోంది. మరోవైపు బంగారం, రాగి గనులతోపాటు, థర్మల్ విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి రంగాల్లో ముందుకు దూసుకుపోతోంది. సింగరేణి బొగ్గు గనులు విస్తరించిన ఆరు జిల్లాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేస్తోంది. 2016 నుంచి మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూనే, అదే ప్లాంటులో 800 మె.వాట్ల అదనపు యూనిట్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు

**రాచకొండ సిపి సుధీర్ బాబు**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈరోజు జరుగనున్న మెస్సీ గోట్ టూర్ - లైవ్ ఈవెంట్ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం రాచకొండ సిపి సుధీర్ బాబు పోలీసులు అపూర్వమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 39,000 మంది ప్రేక్షకులు హాజరుకానున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా మొత్తం 2,500 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు.భద్రతా ఏర్పాట్లలో భాగంగా ట్రాఫిక్ పోలీసులుగా 300 మంది, శాంతిభద్రతా సిబ్బంది 1492 మంది, టిఎస్ఎస్‌పి/ఎఆర్ విభాగాల 18 ప్లాటూన్లు, ఆక్టోపస్ బృందాలు, వజ్ర వాహనాలు, మౌంటెడ్ పోలీస్ ఫోర్స్‌తో పాటు అగ్నిమాపక శాఖకు చెందిన 4 ఫైరింజన్‌లు మోహరించారు. ఎస్బి, సిసిఎస్, ఎస్‌ఓటి, ఐటి సెల్ వంటి విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. స్టేడియం లోపల-బయట మొత్తం 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి జాయింట్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. బిడి బృందాలు, బాంబు నిర్వీర్య దళం, స్నిఫర్ డాగ్స్‌తో రోజు మొత్తం యాంటీ-సాబటేజ్ తనిఖీలు కొనసాగుతున్నాయి. ప్రతి సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు పై ర్యాంకులకు విహెచ్‌ఎఫ్ సెట్‌లను కేటాయించి కమ్యూనికేషన్‌ను బలోపేతం చేశారు.ప్రవేశ నియమాల పరంగా ప్రేక్షకులను కేవలం యుఆర్ కోడ్ సాఫ్ట్ కాపీ టికెట్ ఆధారంగామాత్రమే అనుమతిస్తారు. ప్రతి యుఆర్ కోడ్ ఒక్కసారి మాత్రమే స్కాన్ అవుతుంది. జిరాక్స్ కాపీలు లేదా డూప్లికేట్ కోడ్‌లు చెల్లవు. పాస్‌ధారు లకు బార్‌కోడ్ ఫిజికల్ పాస్‌లు జారీ చేశారు. అక్రమంగా ప్రవేశానికి ప్రయత్నించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.స్టేడియంలో ల్యాప్ టాప్‌లు, కెమెరాలు, వాటర్ బాటిళ్లు, సిగరెట్లు, లైటర్లు, గొడుగులు, బైనాక్యులర్లు, పెన్‌లు, హెల్మెట్లు, బ్యాగులు, బయట ఆహారం వంటి నిషేధిత వస్తువులను అనుమతించ లేదు. ప్రేక్షకుల భద్రత కోసం షీ టీమ్స్, ప్రత్యేక వెండర్ మానిటరింగ్ టీమ్‌లు, పర్యవేక్షణ బృందాలు నియమించారు.స్టేడియం చుట్టూ 13 బాహ్య ద్వారాలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, జనసమ్మర్ధ నియంత్రణ కోసం 5 పెట్రోలింగ్ టీమ్‌లు కూడా మోహరించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలందించేందుకు అంబులెన్స్‌ల సంఖ్యను 3 నుండి 5కి పెంచారు.ప్రేక్షకులు స్టేడియం లోపలికి సునాయాసంగా చేరుకునేందుకు ప్రధాన రహదారులపై హబ్సిగూడ, ఎల్ బి నగర్, మేడిపల్లి, రామంతపూర్ దారుల వద్ద స్పష్టమైన సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. పార్కింగ్‌ను ఐఐఎల్‌ఎ పార్కింగ్ ప్రాంతంలో మాత్రమే అనుమతిస్తున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి ప్రవేశం కల్పించనున్నారు. మెస్సీ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసులు అత్యధిక జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలియజేశారు.

# శాలపల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా రావుపద్మ ప్రచారం

**శాలపల్లి,డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక సంస్థల ఎన్నికల వేళ శాలపల్లి గ్రామంలో బీజేపీ ప్రచారం వేగం పెంచుకుంది. గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి కాత్రేవుల రాజుకు మద్దతుగా పార్టీ నేత రావుపద్మ శుక్రవారం గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు.ప్రచార కార్యక్రమంలో రావుపద్మ మాట్లాడుతు… "శాలపల్లి గ్రామం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి అధికారాన్ని ఇవ్వాలి. అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాత్రేవుల రాజును సర్పంచ్‌గా భారీ మెజారిటీలతో గెలిపించాలి" అని గ్రామ ప్రజలను కోరారు.గ్రామంలో ప్రాథమిక సౌకర్యాల విస్తరణ, రహదారి మరమ్మతులు, తాగునీటి సమస్య పరిష్కారం, యువతకు ఉపాధి కార్యక్రమాలు వంటి అనేక అభివృద్ధి ప్రణాళికలను త్వరలో అమలు చేస్తామని ఆమె తెలిపారు.ప్రచారంలో బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

◆ **ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ**

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.







# సర్పంచ్ అభ్యర్థి సద్దాం హుస్సేన్‌కు మద్దతుగా జంగా రాఘవరెడ్డి రోడ్ షో

**వేలేరు,డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి సద్దాం హుస్సేన్‌కు మద్దతుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సద్దాం హుస్సేన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్‌గా సద్దాం విజయం సాధిస్తే వేలేరు గ్రామానికి రూ.2 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. పార్టీ మార్పులు, పదవుల కోసమే రాజకీయాలు చేసే నాయకులు తాముకాదని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులమని రాఘవరెడ్డి పేర్కొన్నారు. సద్దాం హుస్సేన్‌పై 'రౌడీ' అనే ఆరోపణలు చేస్తున్నట్లు ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఆ ఆరోపణలను ఆయన ఖండించారు. అన్యాయాన్ని ప్రశ్నించినా, సమస్యలపై పోరాటం చేసినా రౌడీగా పరిగణించడం తగదని అన్నారు. సద్దాం హుస్సేన్ గ్రామ ప్రజలకు ఎప్పుడూ తోడుగా ఉండే వ్యక్తి అని, ప్రజల సమస్యలపై పనిచేసే నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నాడని రాఘవరెడ్డి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో సద్దాంను గెలిపించాలని ప్రజలను కోరారు.



# జీలుగుల గ్రామంలో భూవివాదం ఉద్రిక్తతకు దారితీసింది



**ఎల్కతుర్తి, డిసెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** ల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామంలో భూవివాదం కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో ఉన్న ఒక ఇంటి స్థలానికి ఆనుకొని అనుమతి లేకుండా టాయిలెట్‌కు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ గుంత తవ్వడంతో వివాదం తీవ్రరూపం దాల్చింది. దీనిపై స్థల యజమాని ప్రశ్నించగా, మరో వ్యక్తి దురుసు ప్రవర్తనకు పాల్పడి బెదిరింపులు చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారం గ్రామంలో ఆందోళనకు దారితీసింది.

ఈ విషయాన్ని సంబంధిత వ్యక్తులు గ్రామ పెద్దలు మరియు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నివాస ప్రాంతంలో అనుమతి లేకుండా సెప్టిక్ ట్యాంక్ గుంతలు తవ్వడం శానిటేషన్ ప్రమాణాలకు విరుద్ధమని, అలాగే ఆరోగ్యపరమైన ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పొరుగున ఉన్న భూయజమానుల హక్కులను కూడా ఇది ఉల్లంఘిస్తున్నట్టు వారు పేర్కొంటున్నారు.

ఈ ఘటనపై పంచాయతీ అధికారులు విచారణ ప్రారంభించనున్నట్లు సమాచారం. సమస్యపై అధికారులు ఏ చర్యలు తీసుకుంటారు, వివాదం ఎలా పరిష్కారమవుతుందన్న అంశంపై గ్రామస్థుల్లో ఆసక్తి నెలకొంది.

# ఎల్కతుర్తి మండలంలో ఉత్కంఠ భరితంగా తొలి విడత ఎన్నికలు

◆ **అభ్యర్థుల మధ్యల నువ్వా నేనా అన్నట్టు సాగిన ఓట్ల లెక్కింపు**



గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మి బిక్షపతి



ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న గ్రామస్తులు

**ఎల్కతుర్తి,డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండలంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. అభ్యర్థులు నువ్వా-నేనా అన్నట్టుగా ప్రతి. ఓటు కోసం పోటీపడడంతో గ్రామాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించారు. సాయంత్రం వరకు జరిగిన ప్రశాంతమైన పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలు ఒక్కొక్కటి వెలువడ్డాయి. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి పోటీ నెలకొనగా, కొంతమంది అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలుపొందడం ప్రత్యేకతగా నిలిచింది. వివిధ గ్రామాల్లో వచ్చిన ఫలితాలు ఇలా ఉన్నాయి. గుంటూరుపల్లిలో సూదిరెడ్డి శ్రీ రాంచౌదరి కాంగ్రెస్ తరపున గెలుపొందగా, శాంతినగర్‌లో బాసాని వేళాంగిణి మేరి బీఆర్ఎస్ తరపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆరెపల్లిలో స్వతంత్ర అభ్యర్థి పోతరబోయిన స్రవంతి విజయం సాధించారు. రామకృష్ణాపూర్‌లో బొంత రమేశ్, పెంచికల్పేటలో ముప్పు శైలజ, వీరనారాయణపూర్‌లో పుల్లూరి శ్రీధర్రావు, జీల్గులలో గణబోయిన సృజన, బావుపేటలో బతిని రవీందర్ గౌడ్, దండేపల్లిలో గొలిపెల్లి సంపత్, వల్భాపూర్‌లో పొనగంటి శ్వేత, కేశవాపూర్‌లో మెతుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, తిమ్మాపూర్‌లో ముప్పు మానస కాంగ్రెస్ తరపున గెలుపొందారు. ఇందిరానగర్‌లో అంబాల రాజుకుమార్, జగన్నాథపూర్‌లో పంజాల యాదగిరి, కోతులనడుమలో మాట్ల లింగయ్య, చింతలపల్లిలో బొంకూరి రజిత, సూరారంలో బాషబోయిన నీల, ఎల్కతుర్తిలో మునిగడప లావణ్య, దామెరలో మంకని పద్మ బీఆర్ఎస్ తరపున విజయం సాధించారు. గోపాల్పూర్‌లో కర్రె లక్ష్మి సీపీఐ తరపున విజయం దక్కించుకున్నారు. మొత్తం మండలం వ్యాప్తంగా జరిగిన ఈ తొలి విడత పోలింగ్‌లో కాంగ్రెస్ 10 స్థానాలు, బీఆర్ఎస్ 8 స్థానాలు, సీపీఐ 1 స్థానం, స్వతంత్ర అభ్యర్థి 1 స్థానం గెలుచుకోవడంతో ఎన్నికల పోటీ ఉత్కంఠగా సాగినట్లు ఫలితాలు స్పష్టంచేశాయి. గ్రామాల్లో ఒక రోజు పొడవున సాగిన రాజకీయ వేడి చివరికి ఫలితాల రూపంలో శాంతించగా, గెలుపొందిన అభ్యర్థులలో సంతోషం వెల్లివిరిసింది.

# పోలీసుల పేరు చెప్పి బంక్ మేనేజర్‌కు టోకరా!

**మేడ్చల్, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంక్ మేనేజర్ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కాడు. తాను సబ్ ఇన్‌స్పెక్టర్ అంటూ బోగారం పెట్రోల్ బంక్ మేనేజర్‌కు ఓ సైబర్ నేరగాడు కాల్ చేసి కీసర ఇన్‌స్పెక్టర్‌కు ఆన్‌లైన్‌లో నగదు కావాలని కోరాడు. డబ్బును బంక్ వద్దకు పంపిస్తానని తెలిపారు. బంక్ మేనేజర్ వాట్సాప్‌లో ప్రొఫైల్ ఫోటో, ట్రూ కాలర్‌లో సీఐగా రావడంతో మోసగాడు పంపిన స్కానర్‌కు రూ. 20 వేలు పంపించాడు. సాయంత్రం వరకు చూసినా డబ్బులు రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల ఫిర్యాదు

**సికింద్రాబాద్, డిసెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** తమకు నాణ్యత లేని భోజనం పెడుతున్నారని 50 మంది విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేటలో చోటుచేసుకుంది. జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులు గురువారం భోజనంలో నాణ్యత లేదని, అసౌకర్యాల మధ్య ఉంటున్నామని, ప్రశ్నిస్తే కొడుతున్నారని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక తహసీల్దార్, పోలీసులు విచారణకు వెళ్లారు.

# బట్టలు ఉతకడానికి ఎంతసేపు నానబెట్టాలి?

బట్టలు ఉతికేముందు.. ఎంత సేపు నానబెట్టాలి.. ఎప్పుడు ఉతకాలి అనే విషయాలను కూడా తెలుసుకోవడం ముఖ్యం.. వాషింగ్ మెషిన్ ఉన్న వారు డైరెక్ట్ గా అందులో దుస్తులను వేస్తారు.. అయితే.. చేతితో బట్టలు ఉతుకుతుంటే, ఉతకడానికి ముందు వాటిని ఎంతసేపు నానబెట్టాలో మీరు తెలుసుకోవాలి. అసలే శీతాకాలం.. బట్టలు తొందరగా ఆరవు.. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది కావున.. తొందరగా ఆరవు.. ఇదంతా తెలిసిన విషయమే.. బట్టలు ఉతికే ముందు.. ఎంత సేపు నానబెట్టాలి.. ఎప్పుడు ఉతకాలి అనే విషయాలను కూడా తెలుసుకోవడం ముఖ్యం.. వాషింగ్ మెషిన్ ఉన్న వారు డైరెక్ట్ గా అందులో దుస్తులను వేస్తారు.. అయితే.. చేతితో బట్టలు ఉతుకుతుంటే, ఉతకడానికి ముందు వాటిని ఎంతసేపు నానబెట్టాలో మీరు తెలుసుకోవాలి. కొన్ని బట్టలు చాలా మృదువుగా ఉంటాయి లేదా ఎక్కువసేపు నానబెట్టినట్లయితే, రంగులు మసకబారుతాయని.. ఎక్స్‌పర్టస్ చెబుతున్నారు. నిజానికి, బట్టలను డిటర్జెంట్ నీటిలో ఎక్కువసేపు నానబెట్టడం పొరపాటుగా పరిగణించబడుతుంది. ఇది బట్టలను శుభ్రం చేసినప్పటికీ, ఇది నష్టాన్ని కూడా కలిగిస్తుంది. బట్టలను ఎక్కువసేపు నానబెట్టడం వల్ల అవి వదులుగా, కుంచించుకుపోయి, లింట్ బయటకు వచ్చి రంగులు మసకబారుతాయి.కొన్నిసార్లు, రాత్రంతా లేదా రోజంతా బట్టలను నానబెట్టడం వల్ల అవి దుర్వాసన వెదజల్లవచ్చు. ఉతికిన తర్వాత కూడా ఈ వాసన అలాగే ఉంటుంది. కాబట్టి, మురికిగా ఉన్న బట్టల రకాన్ని బట్టి మీరు బట్టలను నానబెట్టాలి. అసలు ఎంత సేపు బట్టలు నానబెట్టాలి.. బట్టలు ఉతకడానికి ముందు అరగంట పాటు నీరు డిటర్జెంట్ కలిపిన ద్రావణంలో నానబెట్టడం సురక్షితమైన పద్ధతి. ఈ సమయం ఫాబ్రిక్ మురికిని బట్టి ఒక గంట వరకు ఉండవచ్చు. ఉదాహరణకు, పట్టును 30 నిమిషాలు, ఉన్నిని అరగంట పాటు, కాటన్, ఇతర తక్కువ సున్నితమైన బట్టలను ఒక గంట పాటు నానబెట్టవచ్చు. బట్టలను నీటిలో నానబెట్టే ముందు మరకలు, లోతుగా పాతుకుపోయిన మురికిని తొలగించండి. ముందుగా ఆ మరకలను శుభ్రంచేసి ఉతికితే ఫలితం ఉంటుంది.. అలాగే, లేత రంగు బట్టలను ముదురు రంగు బట్టలతో ఎప్పుడూ నానబెట్టకండి. సున్నితమైన మృదువు బట్టలను కఠినమైన బట్టలతో ఎప్పుడూ నానబెట్టకండి.



# గర్భధారణ.. మహిళల్లో వృద్ధాప్యానికి కారణమా?




సమకాలీన వైద్య పరిశోధనలు మన జీవితశైలి మరియు శరీర మార్పులపై ఆసక్తికర దృక్పథాలను తెలియజేస్తున్నాయి. ఇటీవల న్యూయార్క్‌లోని ప్రసిద్ధ కొలంబియా యూనివర్సిటీ మెయిల్మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నిర్వహించిన ఒక అధ్యయనం, మహిళల్లో గర్భధారణ జీవ సంబంధమైన వృద్ధాప్యాన్ని గణనీయంగా వేగవంతం చేస్తుందని ఆశ్చర్యకరంగా వెల్లడించింది. ఈ పరిశోధనలో పాల్గొన్న మహిళల్లో, గర్భం దాల్చినవారు తమ సమాన వయస్సు సహచరులతో పోల్చినప్పుడు శారీరకంగా మరింత పెద్దవారిగా కనిపించారు. ఈ ఫలితాలు మానవ శరీరంలో గర్భధారణ సంబంధిత జీవక్రియలు ఎలాంటి మార్పులను తీసుకువస్తాయో గుర్తించడానికి శాస్త్రవేత్తలకు కొత్త ఆలోచనలను అందించాయి. ఈ అధ్యయనం శరీరంలోని సెల్యులర్ మార్పులు మరియు జన్యు స్థాయిలో జరిగే ప్రక్రియలపై దృష్టి సారించింది. గర్భధారణ సమయంలో మహిళల శరీరం అనేక భారీ మార్పులను ఎదుర్కొంటుంది, ఇవి జీవశాస్త్రపరమైన వృద్ధాప్యాన్ని త్వరగా పెంచుతాయని పరిశోధకులు గుర్తించారు. గర్భం దాల్చిన స్త్రీల్లో, టెలోమెర్లు అనే క్రోమాసోమ్ చివరి భాగాలు త్వరగా చదరపడటం గమనించబడింది, ఇది సెల్‌ల పాతపడటానికి ప్రధాన కారణం. ఈ మార్పు గర్భధారణ సమయంలో శరీరం శిశువు అభివృద్ధికి అవసరమైన ఎనర్జీ మరియు పోషకాలను ప్రాధాన్యతగా కేటాయించడం వల్ల జరుగుతుందని శాస్త్రవేత్తలు వివరించారు. ఫలితంగా, గర్భం దాల్చని మహిళలతో పోల్చినప్పుడు, ఈ స్త్రీలు చర్మం, ఎముకలు మరియు ఇతర శారీరక లక్షణాల్లో మరింత వృద్ధాప్య సంకేతాలను చూపిస్తారు. ఈ ప్రక్రియ శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను పెంచడం ద్వారా మరింత తీవ్రమవుతుందని అధ్యయనం సూచిస్తోంది. అద్భుతంగా, ఈ జీవశాస్త్రపరమైన మార్పులు పురుషుల్లో కనుగొనబడలేదని పరిశోధన ఫలితాలు స్పష్టం చేశాయి. పురుషుల శరీరంలో గర్భధారణ లేదా ఇలాంటి భారీ పునరుత్పత్తి ప్రక్రియలు లేనందున, వారి టెలోమెర్ చదరపడటం సాధారణ జీవనశైలి కారణాలపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్న పురుషులు మరియు మహిళల మధ్య పోలిక చేసినప్పుడు, మహిళల్లో మాత్రమే గర్భధారణ సంబంధిత వృద్ధాప్య వేగం గణనీయంగా ఎక్కువగా ఉందని గుర్తించారు. ఇది లింగ భేదాలు మరియు పునరుత్పత్తి ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధాన్ని హైలైట్ చేస్తుంది. పరిశోధకులు ఈ ఫలితాలు మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త వైద్య విధానాలకు దారితీస్తాయని ఆశిస్తున్నారు. ఈ పరిశోధన ఫలితాలు మహిళలకు గర్భధారణ మరియు దీర్ఘకాలిక ఆరోగ్యం మధ్య సమతుల్యతను కనుగొనడానికి ముఖ్యమైనది. గర్భధారణ తర్వాత వృద్ధాప్య సంకేతాలను నియంత్రించడానికి జీవన శైలి మార్పులు, పోషకాహారం మరియు వ్యాయామం ప్రాముఖ్యతను పరిశోధకులు ఒత్తిడి చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ జ్ఞానాన్ని ఉపయోగించుకుని, మహిళల్లో వృద్ధాప్యాన్ని వాయిదా వేయడానికి కొత్త చికిత్సలు అభివృద్ధి చేయవచ్చని వారు భావిస్తున్నారు. మొత్తంగా, ఈ అధ్యయనం మానవ జీవిత చక్రంలో పునరుత్పత్తి పాత్రను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఇలాంటి కొత్త ఆవిష్కరణలు వైద్య శాస్త్రంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తాయని ఆశించవచ్చు.

# ఆయుర్వేద స్నాన రహస్యాలు..

ఆధునిక జీవిత శైలిలో, చాలామంది వ్యక్తులు ఉదయం నుంచే పనుల హడావుడిలో పడి, స్నానాన్ని కేవలం త్వరగా ముగించే ఒక రొటీన్‌గా పరిగణిస్తుంటారు. ఇలాంటి త్వరిత స్నానాలు శరీరాన్ని క్లీన్ చేస్తాయి అని అనుకుంటున్నప్పటికీ, అవి మన శరీరానికి రోజువారీ శ్రమను పూర్తిగా తొలగించలేకపోతాయి. నిజమైన స్నానం అంటే, శరీరం మరియు మనసును పూర్తిగా ప్రశాంతింపజేసే, శక్తిని పునరుద్ధరించే ప్రక్రియ. ఇది కేవలం నీటితో మునిగిపోవడం మాత్రమే కాకుండా, శరీరాన్ని పోషించే సహజ పదార్థాలతో మిళితమైన ఒక ఆచారం. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం, ఇలాంటి స్నానాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరచి, రోజంతా ఉత్సాహాన్ని కలిగిస్తాయి. ఆయుర్వేదం శాస్త్రంలో స్నానాన్ని ఒక ముఖ్యమైన రోగనిరోధక చర్యగా పరిగణిస్తారు, ఎందుకంటే ఇది శరీరంలోని టాక్సిన్లను తొలగించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సాధారణ నీటితో స్నానం చేస్తే శుభ్రత మాత్రమే వస్తుంది, కానీ ఆయుర్వేద పద్ధతుల ప్రకారం, స్నాన నీటిలో సహజ పదార్థాలు కలిపితే శరీరం మరింత హాయిగా, శక్తివంతంగా మారుతుంది. ఈ పదార్థాలు శరీరాన్ని శుద్ధి చేయడమే కాకుండా, చర్మానికి తేమను అందించి, మానసిక శాంతిని కలిగిస్తాయి. ముఖ్యంగా, రోజువారీ ఒత్తిడి మధ్య ఇలాంటి స్నానాలు మనసును ప్రశాంతం చేసి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ విధంగా, స్నానం కేవలం ఒక శౌచక్రియ కాకుండా, ఒక సంపూర్ణ ఆరోగ్య చికిత్సగా మారుతుంది. సువాసిత స్నానం కోసం, స్నాన నీటిలో గంధం పొడి, మల్లెలు, గులాబీ రేకలు వంటి సహజ పదార్థాలు కలిపడం అద్భుతమైన ఫలితాన్ని ఇస్తుంది. గంధం పొడి శరీరాన్ని శుద్ధి చేస్తూ, చర్మానికి మృదుత్వాన్ని అందిస్తుంది, మరియు దాని సుగంధం మనసును ఉత్తేజపరుస్తుంది. మల్లెలు మరియు గులాబీ రేకలు కలిపితే, నీటి నుంచి వ్యాపించే చక్కని వాసన శరీరమంతా మన్నిక చేస్తుంది, ఇది రోజంతా మనల్ని ఫ్రెష్‌గా ఉంచుతుంది. ఈ పదార్థాలు చర్మ పోర్‌స్‌లను తెరిచి, టాక్సిన్లను బయటకు తీసుకువెళ్తాయి, తద్వారా చర్మం మరింత మెరిసిపోతుంది. ఇలాంటి స్నానం తర్వాత, మీరు స్పా నుంచి వచ్చినట్టు అనుభూతి చెందుతారు, మరియు ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగకరం. శరీరంలోని శ్రమను తొలగించడానికి, కమలాపండు మరియు నిమ్మతొక్కలను వేడి నీటిలో కలిపి స్నానం చేయడం ఆయుర్వేదంలో ప్రసిద్ధమైన పద్ధతి. కమలాపండు యొక్క ఆహారవంతమైన గుణాలు శరీరాన్ని తేలికపరుస్తాయి, మరియు అది మాంసపేశుల బిగుతును తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. నిమ్మతొక్కలు యాంటీబాక్టీరియల్ లక్షణాలతో కలిసి, చర్మాన్ని శుద్ధి చేస్తూ, శరీరానికి శక్తిని పునరుద్ధరిస్తాయి. వేడి నీటిలో ఈ పదార్థాలు కలిపి 1015 నిమిషాలు మునిగిపోతే, శ్రమ మరియు అలసట అదృశ్యమవుతాయి, మరియు మీరు తేలికగా, ఉత్సాహంగా అనుభవిస్తారు. ఈ స్నానం రోజువారీ రొటీన్‌లో చేర్చుకుంటే, మీ ఆరోగ్యం మరింత బలపడుతుంది, మరియు ఆయుర్వేద గ్రంథాల ప్రకారం ఇది దీర్ఘాయుష్షుకు కూడా సహాయపడుతుంది.






# మార్కెట్లో ఎలక్ట్రిక్ దుప్పట్లు కొంటున్నారా?

మార్కెట్లో ఇప్పుడు ఎలక్ట్రిక్ దుప్పట్లు అందుబాటులో ఉన్నాయి. చలికాలంలో వీటిని ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. వీటిని తీసుకునేముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవగాహన లేకుండా ఏది పడితే అది కొనుగోలు చేస్తే ఇబ్బంది పడే అవకాశముంది. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతున్నాయి. దీని వల్ల చలి పులి పంజా విసురుతోంది. చలితో ప్రజలు వణికిపోతున్నారు. రాత్రి, ఉదయం వేళల్లో చలికి తట్టుకోలేక బయటకి వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపించడం లేదు. మార్చి వరకు చలి ఇలాగే కొనసాగే అవకాశముందని వాతావరణశాఖ చెబుతోంది. దీంతో చలితో హీటర్లు, గీజర్లు వినియోగం భారీగా పెరిగిపోయింది. దీంతో పాటు ఇప్పుడు మార్కెట్లోకి ఎలక్ట్రిక్ దుప్పట్లు కూడా వచ్చేశాయి. చలి పెరుగుతున్న క్రమంలో ఉపశమనం పొందేందుకు ఎలక్ట్రిక్ దుప్పట్లను చాలామంది వినియోగిస్తున్నారు. దీంతో వీటి సేల్స్ కూడా ఒక్కసారిగా పెరిగిపోయాయని చెప్పవచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ ఈ కామర్స్ వెబ్‌సైట్లలో ఎలక్ట్రిక్ దుప్పట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముందుగా కొనేటప్పుడు దానికి బిఐఎస్ ధృవీకరణ లేదా ఐఎస్ఐ ధృవీకరణ ఉందా.. లేదా అనేది చూడండి. విద్యుత్ దుప్పట్లను తయారు చేయలంటే ప్రభుత్వం నుంచి బీఐఎస్ సర్టిఫికేషన్ పొందాల్సి ఉంటుంది. మీరు కొనాలనుకుంటే వాటిని చెక్ చేసుకోవాల్సి ఉంది. ఇక దుప్పటి లోపల వైరింగ్ నాణ్యత చూడండి. అలాగే ఫాబ్రిక్ క్వాలిటీ కూడా చెక్ చేయండి. వైర్ విరిగితే కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. దీంతో వైర్ బలంగా ఉండేలా చూసుకోండి ఇక మీరు కొనుగోలు చేయాలనుకునే ఎలక్ట్రిక్ దుప్పటిలో ఎలాంటి ఫీచర్లు ఉన్నాయో చెక్ చేసుకోండి. టెంపరేచర్ సెట్టింగ్స్, ఆటో షట్ డౌన్, ఆటో ఆఫ్ ఫీచర్, మల్టిపుల్ టెంపరేచర్ వంటి ఫీచర్లను చూడండి. మీరు టైమ్ సెట్ చేసుకుంటే.. ఆ టైమ్ తర్వాత వేడి తగ్గుతుంది. ఇలాంటి ఫీచర్లు చూడండి. ఇక శుభ్రతను తొలగించే కంట్రోలర్ ఉన్న దుప్పటిని ఎంచుకోవడం మంచిది. ఇది ఆటోమేటిక్‌గా దుమ్ము, ధూలిని తొగిస్తుంది


# మహిళలలో మాసిక నొప్పులు.. సాధారణమా, లేక సమస్యా?



మహిళల్లో మాసిక రక్తస్రావం సమయంలో నొప్పి అనేది సాధారణ సమస్యగా కనిపించినప్పటికీ, దీని తీవ్రత మరియు స్వభావం ఆరోగ్య స్థితిని సూచిస్తుంది. ప్రైమరీ డిస్మెనోరియా అనే పరిస్థితి, మాసిక చక్రం ప్రారంభమైనప్పటి నుంచి కనిపించే సాధారణ నొప్పి. ఇది సాధారణంగా మొదటి రెండు రోజుల్లో మాత్రమే ఉంటుంది మరియు ఇది యూటరస్ కంట్రాక్షన్‌ల వల్ల వచ్చే సహజ ప్రక్రియ. ఈ నొప్పి తలనొప్పి, వికారం లేదా వాంతులతో కూడి ఉండవచ్చు, కానీ ఇది ఏదైనా తీవ్రమైన వ్యాధి సూచన కాదు. చాలా మంది మహిళలు హాట్ వాటర్ బాగ్ లేదా సాధారణ మందులతో దీన్ని నిర్వహిస్తారు. సెకండరీ డిస్మెనోరియా అయితే, మాసిక చక్రం ప్రారంభమైన తర్వాత కొన్ని సంవత్సరాల తర్వాత కనిపించే అసాధారణ నొప్పి. ఇక్కడ నొప్పి మాసికం ముందు లేదా తర్వాత కూడా కొనసాగుతుంది మరియు తీవ్రంగా ఉంటుంది, ఇది ఎండోమెట్రియోసిస్ లేదా యూటరస్ ఇన్ఫెక్షన్‌ల వంటి దాచిన సమస్యలకు సంకేతం. ఈ పరిస్థితిలో మహిళలు తమ రోజువారీ పనులు చేయలేకపోతారు మరియు నొప్పి శరీరం ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. ఇది మాత్రమే కాకుండా, మూత్ర మార్గ సంక్రమణలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉండవచ్చు. ఈ రకమైన మార్పులు గమనించకపోతే, దీర్ఘకాలిక సమస్యలకు దారి తీస్తాయి. ప్రైమరీ మరియు సెకండరీ డిస్మెనోరియా మధ్య ముఖ్యమైన తేడా అవి యూటరస్ లేదా ఇతర గైనకాలజికల్ సమస్యలతో సంబంధం ఉన్నాయా లేదా అని. ప్రైమరీలో నొప్పి మాత్రమే పరిమితమై ఉంటుంది, కానీ సెకండరీలో మొత్తం చక్రం లేదా ఇతర లక్షణాలు ప్రభావితమవుతాయి. ఉదాహరణకు, సెకండరీలో మాసిక రక్తస్రావంలో మార్పులు, లేదా సహవాస సమయంలో నొప్పి వంటివి కనిపిస్తాయి. ఇవి అజ్ఞాత వ్యాధులు లేదా ఫైబ్రాయిడ్స్ వంటి సమస్యలకు సూచనలు. ఈ తేడాలను అర్థం చేసుకోవడం మహిళల ఆరోగ్యానికి కీలకం, ఎందుకంటే త్వరగా గుర్తించడం ద్వారా చికిత్స సులభమవుతుంది. నిపుణులు సెకండరీ డిస్మెనోరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే గైనకాలజిస్ట్‌ను సంప్రదించమని సలహా ఇస్తున్నారు. ఇది ఎక్కువ నొప్పి, మార్పులు లేదా ఇతర అసౌకర్యాలతో కూడినప్పుడు మరింత ముఖ్యం. ఉన్నత టెక్నాలజీలతో డయాగ్నోసిస్ చేసి, సరైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి, ఇవి జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. మహిళలు తమ శరీర సంకేతాలను గమనించి, ఆరోగ్య చర్చా చేయించుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు. ఇలాంటి అవగాహన మహిళల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది మరియు సమయానికి చికిత్స అవకాశాలను పెంచుతుంది.

# ఆధునిక కాలంలో పిల్లల పెంపకం

ఈ రోజుల్లో పిల్లల్ని పెంచడం అనేది ఒక సూక్ష్మమైన కళాత్మక పక్రియగా మారింది, ఎందుకంటే తల్లిదండ్రులు రెండు తీవ్రమైన మార్గాల మధ్య చిక్కుకుని ఉన్నారు. ఒకవైపు, కొందరు తల్లిదండ్రులు పిల్లలకు అపరిమిత స్వేచ్ఛను అందించడం ద్వారా వారిని సృజనాత్మకంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారు, మరోవైపు మరికొందరు కఠినమైన నియమాలతో వారిని ఆక్షరాలా అనుసరింపజేస్తూ పెంచుతున్నారు. ఈ రెండు విధానాలు భవిష్యత్తులో పిల్లలకు మానసిక, సామాజిక సమస్యలను తీర్చిపెట్టే ప్రమాదం ఉంది. నిపుణులు హెచ్చరిస్తున్నట్లుగా, సమతుల్య ప్రాక్స్ పద్ధతులు అవలంబించకపోతే, పిల్లలు స్వయం నిర్భరత, భావోద్వేగ నిర్వహణలో బలహీనతలు ఎదుర్కొంటారు. అధిక స్వేచ్ఛను అందించే తల్లిదండ్రుల విధానం పిల్లల్లో బాధ్యతాభావాన్ని బలహీనపరుస్తుంది, ఎందుకంటే వారు తమ చర్యలకు పరిణామాలను అర్థం చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతారు. ఉదాహరణకు, పిల్లలు తమ కోరికలు తప్పించుకోవడానికి అలవాటు చేసుకుంటే, వారు భవిష్యత్తులో నిరాశలు, క్రమశిక్షణ లేకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. ఈ విధానం వారిని స్వార్థపరులుగా మార్చవచ్చు, ఎందుకంటే సామాజిక బాధ్యతలు నేర్చుకోవడానికి ఎటువంటి మార్గదర్శకత్వం లేకుండా పోతుంది. కాబట్టి, స్వేచ్ఛను అందించేటప్పుడు, తల్లిదండ్రులు పరిమితులను స్పష్టంగా నిర్దేశించి, పరిణామాలను వివరించడం ముఖ్యం. అతి క్రమశిక్షణతో పిల్లల్ని పంజరంలో మడుగులా పెంచడం వారి సృజనాత్మకతను, స్వాతంత్ర్య భావాన్ని అణచివేస్తుంది, ఫలితంగా వారు భయం, ఆందోళనలతో కూడిన జీవితాన్ని గడుపుతారు. ఈ పద్ధతి పిల్లల్లో భావోద్వేగ సమస్యలను పెంచి, వారు తప్పుల నుండి నేర్చుకోవడానికి అవకాశం లేకుండా చేస్తుంది. ఉదాహరణకు, కఠిన నియమాలు వల్ల పిల్లలు తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి భయపడతారు, ఇది వారి సామాజిక పరస్పర చర్యలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, క్రమశిక్షణ అవసరమైనా, అది ప్రోత్సాహకరంగా, వివరణాత్మకంగా ఉండాలి, తప్ప మొదటి స్థాయిలో ఉన్న భావోద్వేగ గాయాలు భవిష్యత్తులో దీర్ఘకాలిక సమస్యలుగా మారతాయి. నిపుణులు సూచించినట్లుగా, పిల్లల పెంపకంలో సమతుల్యత కోసం పరోపకార గుణం, ఆంగర్ మేనేజ్‌మెంట్, గౌరవం, ప్రేమానురాగాలు, బాధ్యత, కార్యదక్షత, తప్పును అంగీకరించడం, సమయపాలన వంటి కీలక నైపుణ్యాలను నేర్పించడం అత్యంత ముఖ్యం. ఈ గుణాలు పిల్లలను మాత్రమే కాక, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తయారు చేస్తాయి. ఉదాహరణకు, ఆంగర్ మేనేజ్‌మెంట్‌ను ద్వారా పిల్లలు భావోద్వేగాలను నిర్వహించుకోవడం నేర్చుకుంటారు, మరియు సమయపాలన ద్వారా వారు కార్యదక్షతను పెంచుకుంటారు. ఈ నైపుణ్యాలను రోజువారీ జీవితంలో అమలు చేస్తూ, తల్లిదండ్రులు పిల్లలకు ఒక బలమైన పునాది వేసి, వారిని భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా మార్చవచ్చు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


మహిళలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో



# గృహ హింస నివారణలో మై చాయిసెస్ ఫౌండేషన్ కీలక భూమిక

- మహిళలు,బాలికల రక్షణతో పాటు కుటుంబాల్లో సౌహార్ద కోసం విస్తృత సేవలు
- మై ఛాయిసెస్ సేవలను మహిళలు,బాలికలు సద్వినియోగం చేసుకోవాలి
- పర్ల్ చోరగుడి,హెడ్ అఫ్ ఇంటర్వెన్షన్స్,మై ఛాయిసెస్ సంస్థ

హన్మకొండ,డిసెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):
మహిళలు,బాలికల రక్షణతో పాటు కుటుంబాల్లో సౌహార్ద వాతావరణం ఏర్పడాలనే లక్ష్యంతో మై చాయిసెస్ ఫౌండేషన్ విస్తృత సేవలు అందిస్తున్నట్లు సంస్థ కార్యక్రమాల విభాగ బాధ్యురాలు(హెడ్ అఫ్ ఇంటర్వెన్స్) పల్ చోరగుడి తెలిపారు.దేశంలో,రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో గృహ హింస సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో, మహిళలు మరియు బాలికలు భయం లేకుండా జీవించే పరిస్థితులు కల్పించడమే మై ఛాయిసెస్ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. హింసకు గురవుతున్న వారు మౌనం పాటించకుండా ముందుకు వచ్చి సహాయం కోరాలని సూచించారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

గృహ హింసకు గురయ్యే మహిళలకు తక్షణ సహాయం, న్యాయ సలహాలు, వైద్య సహకారం, మానసిక పరామర్శ సేవలు సంస్థ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా జరిగే హింసను గుర్తించే విధానాలపై మహిళలకు అవగాహన కల్పిస్తూ, హింస నుంచి బయటపడే మార్గాలను స్పష్టంగా తెలియజేస్తున్నామని చెప్పారు.
కుటుంబాల్లో కలహాలు, మద్యపానం కారణంగా జరిగే హింస, దౌర్జన్య ప్రవర్తన వంటి అంశాలపై గ్రామాలు, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పల్ చోరగుడి తెలిపారు. సమస్యలకు హింస పరిష్కారం కాదని, పరస్పర సంభాషణ మరియు శాంతియుత మార్గాల ద్వారానే కుటుంబ సౌహార్దం సాధ్యమవుతుందని ఆమె అన్నారు.
పరిచయం ఉన్నవారు గృహ హింసకు గురవుతున్నా చాలామంది మౌనం పాటించడం వల్లే సమస్య మరింత పెరుగుతోందని, హింసను ఎదుర్కొంటున్న వారికి అండగా నిలవడం సమాజం బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. హింసను భరిస్తూ జీవించడం మహిళల ఆరోగ్యంపై మాత్రమే కాకుండా పిల్లల మానసిక స్థితిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.
సంక్షోభ పరిస్థితుల్లో మహిళలు, బాలికలకు తక్షణ సహాయం అందించేందుకు వివిధ ప్రాంతాల్లో పరామర్శ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అత్యవసర సహాయం కోసం 1800 212 9131 అనే ఉచిత చరవాణి సంఖ్యతో పాటు, 9333 40 4141 ద్వారా సందేశం పంపడం (ఎస్ఎంఎస్) సంభాషించడం ద్వారా సహాయం పొందవచ్చని వివరించారు. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితమని తెలిపారు.


పర్ల్ చోరగుడి,
(మై ఛాయిసెస్) హెడ్ అఫ్ ఇంటర్వెన్షన్స్

దేశవ్యాప్తంగా ప్రతి మూడు మహిళల్లో ఒకరు ఏదో రూపంలో గృహ హింసను ఎదుర్కొంటున్నారనే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వివరాలను గుర్తు చేస్తూ, ఈ పరిస్థితులను మహిళలు ఒంటరిగా ఎదుర్కొనాల్సిన అవసరం లేదని పర్ల్ చోరగుడి భరోసా ఇచ్చారు. హింసను సహించకుండా ముందుకు వచ్చి సహాయం కోరినప్పుడే మార్పు సాధ్యమవుతుందని చెప్పారు.
మహిళలు, బాలికల భద్రత, పిల్లల రక్షణ, కుటుంబాల్లో పరస్పర గౌరవం పెంపు లక్ష్యంగా మై ఛాయిసెస్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గం ఈ దిశగా కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.


మై ఛాయిసెస్ సంస్థ ప్రతినిధులు



మై ఛాయిసెస్ ఫౌండేషన్ న్యాయ నిపుణురాలు అడ్వకేట్ కవిత శ్రీనివాస్ మాట్లాడుతూ, గృహ హింసకు గురవుతున్న మహిళలు భయంతో మౌనం పాటించకూడదని సూచించారు. హింస శారీరకంగానే కాకుండా మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా కూడా జరుగుతుందని గుర్తించాలన్నారు. గృహ హింసకు చట్టపరమైన రక్షణలు ఉన్నాయని, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం, రక్షణ ఉత్తర్వులు కోరడం, న్యాయ సహాయం పొందడం తమ హక్కు అని తెలిపారు. అవసరమైన సమయంలో న్యాయ సలహా తీసుకోవడం ద్వారా సురక్షిత జీవితం సాధ్యమవుతుందని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.


సంజయ్ కు షీల్డ్,ప్రశంస పత్రం అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

## క్యారమ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన గుర్రపు సంజయ్

హైదరాబాద్, డిసెంబర్12 (తెలంగాణ ముచ్చట్లు):
తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో క్యారమ్ విభాగంలో గుర్రపు సంజయ్ అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. సికింద్రాబాద్‌లోని అవినాష్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సంజయ్, తన ఆటలో చూపిన నైపుణ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పోటీల్లో ప్రత్యేక గుర్తింపు పొందాడు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభావంతుల మధ్య జరిగిన కఠిన పోటీల్లో ప్రతి మ్యాచ్లో తన సత్తాను చాటుతూ సంజయ్ విజయాలు సాధించాడు. ఫైనల్ రౌండ్‌లోనూ సమర్థవంతమైన ఆటతీరుతో ప్రత్యర్థిని ఓడించి ప్రథమ స్థానంలో నిలిచాడు.
సంజయ్ సాధించిన ఈ విజయంపై అవినాష్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా సంజయ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మూడు దేశాల పర్యటనకు మోడీ.. ఇథియోపియాలో తొలిసారి పర్యటన



జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటనకు ప్రధాని మోడీ వెళ్లనున్నారు. డిసెంబరు 15 నుంచి 18వ తేదీ వరకు మూడురోజుల్లో ఈ మూడు దేశాల్లో మోడీ పర్యటించనున్నారు. మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల్లో భారత్‌కు కీలక భాగస్వాములైన ఈ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మోడీ ప్రయత్నిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 బిన్ ఆల్ హుస్సేన్ ఆహ్వానం మేరకు ప్రధాని ముందుగా ఆ దేశానికి వెళ్తారని.. ఆయనతో భారత్‌జోర్డాన్ బంధాల గురించి చర్చిస్తారని తెలుస్తోంది. ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధాలు మొదలై 75 ఏళ్లు కూడా గడవనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలకం కానుంది. అక్కడి నుంచి ఇథియోపియా చేరుకొని, ఆ దేశ ప్రధాని డాక్టర్ అబీయ్ అహ్మద్ అలీని ప్రధాని మోడీ కలుస్తారు. ఇథియోపియాకు వెళ్లడం ప్రధాని మోడీకి ఇదే తొలిసారి కావడం గమనార్హం. అక్కడ చర్చలు ముగిసిన తర్వాత ఒమన్ చేరుకొని, ఆ దేశ రాజు సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్‌ను భారత ప్రధాని కలవనున్నారు. ఈ రెండు దేశాల మధ్య 70 ఏళ్ల బంధాన్ని పురస్కరించుకొని ఇరువురు నేతలకు కీలక భేటీ నిర్వహించనున్నారు. ఇది ఒమన్‌లో మోడీకి రెండో పర్యటన కూడా కావడం గమనార్హం. ఈ పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని నేరుగా భారత్‌కు చేరుకుంటారని విదేశాంగ శాఖ తెలిపింది.

## బ్రిటన్ మ్యూజియంలో దొంగతనం.. భారతీయ కళాఖండాలు మాయం!

బ్రిటన్‌లోని బ్రిస్టల్ నగరంలో ఉన్న ఒక మ్యూజియంలో భారీ దొంగతనం జరిగింది. దుండగులు 600కు పైగా అత్యంత విలువైన వస్తువులను అపహరించారు. వాటిలో బ్రిటిష్ కాలంనాటి భారతీయ కళాఖండాలు కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి, ప్రజల సహాయం కోరుతున్నారు. బ్రిస్టల్‌లోని బ్రిటిష్ ఎంపైర్ అండ్ కామన్వెల్త్ మ్యూజియంలో సెప్టెంబర్ 25న తెల్లవారుజామున 1 నుంచి 2 గంటల మధ్య ఈ చోరీ జరిగింది. గల్లంతైన వస్తువులలో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారికి చెందిన నడుము పట్టీ బకిల్, దంతంతో చేసిన బుద్ధుడి విగ్రహం వంటి అమూల్యమైన భారతీయ వస్తువులు ఉన్నాయి. ఈ కళాఖండాలు బ్రిటిష్ చరిత్రకు సంబంధించిన కీలక ఆధారాలని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎవాన్ అండ్ సోమర్‌సెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నలుగురు అనుమానితులు ఉన్న ఒక సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేశారు. ఈ కేసును విచారిస్తున్న డిటెక్టివ్ కానిస్టేబుల్ డాన్ బర్గన్ మాట్లాడుతూ, "సాంస్కృతికంగా ఎంతో విలువైన ఈ వస్తువుల చోరీ నగరానికి తీరని నష్టం. వీటిలో చాలా వరకు విరాళంగా వచ్చినవే. నిందితులను పట్టుకోవడానికి ప్రజలు సహకరించాలని కోరుతున్నాం'' అని తెలిపారు. ఘటన జరిగి రెండు నెలలు దాటిన తర్వాత పోలీసులు ఈ వివరాలను వెల్లడిరచడం, ప్రజల సహాయం కోరడం చర్చనీయాంశంగా మారింది. ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడిరచారు.





## జెన్-జీ దెబ్బకు కూలిన మరో ప్రభుత్వం.. బల్గేరియా ప్రధాని రాజీనామా!

జెన్‌జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. అవినీతికి వ్యతిరేకంగా యువత సాగించిన ఆందోళనలతో తన ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ గురువారం ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా కాకముందే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రావడానికి ముందుగానే రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు. రాసెన్ ప్రభుత్వ అవినీతిని నిరసిస్తూ వేలాదిమంది యువజనులు బుధవారం బల్గేరియా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్‌పై మండిపడిన యువత ఇది అవినీతిని కప్పిపుచ్చేందుకు తయారుచేసిన బడ్జెట్‌గా అభివర్ణిస్తూ రోడ్లపైకి వచ్చింది. ప్రభుత్వం గతవారం ముసాయిదా బడ్జెట్‌ని ఉపసంహరించుకున్నప్పటికీ ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చల్లారలేదు. అధికార పార్టీ నాయకులతో సమావేశమైన అనంతరం ప్రధాని జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం నేడు రాజీనామా చేస్తున్నదని ప్రకటించారు.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలి..

రాహుల్ గాంధీ ప్రతిపాదన

ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపాదన పెట్టారు. కాలుష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం ప్రభావం ఉందని చెప్పారు. దుప్పటిలా కప్పుకున్న విషపూరితమైన గాలిలో ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిలియన్ల కొద్ది చిన్నారులు విషపూరిత గాలి వల్ల ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారని వాళ్ల జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారని, వృద్ధులు శ్వాస తీసుకోలేక ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈ విషయం సభలో ఉన్న ప్రతిఒక్కరూ అంగీకరించాల్సిందేనని వ్యాఖ్యానించారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్చ జరపాలని రాహుల్ కోరారు. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఢిల్లీలో అయితే దారుణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాలుష్యం నేపథ్యంలో అక్కడ ఆంక్షలు విధించాల్సి వస్తోంది. చలికాలం వచ్చిందంటే ప్రజలు కనీసం ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి.



Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896